క్లుప్తంగా

విరాళం అందజేత



బోధన్: పట్టణ హనుమాన్ దీక్ష సేవా సమితి ప్రతినిధులకు బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి అయేషా ఫాతిమా రూ.25 వేల విరాళం అందించారు. బుధవారం స్థానిక ఏక చక్రేశ్వరాలయం ఆవరణలో గల హనుమాన్ దీక్ష స్వాముల సన్నిధిలో స్వాములను కలిసి విరాళం అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు నాగన్‌పల్లి మధు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ కన్వీనర్ వడ్ల సతీష్‌చారి పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం



బోధన్: బోధన్‌కు చెందిన పంపా సాహితీ పీఠం అధ్యక్షుడు, ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు పురాణే అజయ్ కుమార్ సాహితీ సేవలను గుర్తించి హైదరాబాద్‌కు చెందిన విశ్వశ్రీ ఫౌండేషన్ ఉగాది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. మంగళవారం రాత్రి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అజయ్ కుమార్‌కు ఉగాది జాతీయ పురస్కారాన్ని అందించారు. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు కళారత్న బిక్కి కృష్ణ, ఐఆర్ఎస్ విశ్రాంత అధికారి నరసింహప్ప, తదితరుల చేతుల మీదులగా పురస్కారం అందుకున్నట్లు పురస్కార గ్రహీత అజయ్ కుమార్ బుధవారం తెలిపారు. కవితా రంగంలో తాను అందిస్తున్న సేవలను గుర్తించిపురస్కారానికి ఎంపిక చేశారని పేర్కొన్నారు.

చెక్కుల పంపిణీ



నవీపేట: నిజాంపూర్‌కి చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామానికి చెందిన యాతాలం మల్లయ్యకు రూ.60 వేలు, గోవూరు శ్రీనివాస్‌కు రూ. 40 వేలు మంజూరైనట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బుచ్చన్న, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

హసాకొత్తూర్‌లో ఇద్దరికి..



కమ్మర్‌పల్లి: హసాకొత్తూర్‌లోని ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం అందజేశారు. జి.లింబాయికి రూ.24.50 వేలు, ఆర్.గంగన్నకు రూ.22 వేలు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, నాయకులు నోముల నరేందర్,కిరీటి,గోపి,తదితరులు పాల్గొన్నారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



బోధన్: శోభకృత్‌నామ ఉగాది నూతన తెలుగు సంవత్సరం పురస్కరించుకుని బోధన్ కమ్మ సంఘం, కాకతీయ చేయూత ట్రస్ట్ సంయుక్తంగా ముద్రించిన క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. బుధవారం పట్టణ శివారులోని కమ్మ సంఘం భవన్‌లో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ ప్రతినిధులు పీవీ సుబ్బారావు, శివన్నారాయణ, వై. శ్రీనివాస్, కాట్రగడ్డ భారతి, డాక్టర్ సునీల్ కుమార్, మినార్‌పల్లి మాజీ సర్పంచ్ ముప్ప చలపతి రావు పాల్గొన్నారు.

పంచాంగాల అందజేత



నిజామాబాద్ సిటీ: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగాలకు పండితులు ప్రత్యేక పూజలు చేశారు. నగరంలోని కుమార్ గల్లీలో బుధవారం పండితులు దిలీప్‌శర్మ, డీకంపల్లి శ్రీనివాస్‌లు పూజలు చేసి వాటిని బ్రహ్మణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పండితులు వేణుగోపాల్‌రావు, సంపత్‌కుమారాచార్య, ప్రవీణ్ శర్మ, శ్రీనివాస్ శర్మ, గిరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పర్వదిన వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ఉగాది వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద ప్రధాన అర్చకులు పంచాంగ పఠనం చేశారు. ఏడాది కాలంలో జరగబోయే కార్యక్రమాలపై భవిష్య వాణిని వినిపించారు. పలుచోట్ల ఉగాది పచ్చడి పంపిణీ చేసి పండుగ విశిష్టత గురించి వివరించారు. ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లను ఊరేగించారు. పలు గ్రామాల్లో జడకొప్పు, కోలాటాలు ఆడారు

– సాక్షి నెట్‌వర్క్



కంజర్‌లో పెద్దమ్మ ఆలయం వద్ద ఎడ్ల బండ్ల ఊరేగింపు



చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో పంచాంగం చెబుతున్న ఆచార్య సంపత్ కుమార్



టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



జక్రాన్‌పల్లి:లక్ష్మీనర్సింహ ఆలయంలో పూజలు



సిరికొండలో... పురోహితులు శ్రీకాంత్ శర్మ



బోర్గాం(పి)లో ..



జక్రాన్‌పల్లి: బ్రాహ్మణ్‌పల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ స్వాములు



సిరికొండ మండలం గడ్కోల్‌లో జడకొప్పు ఆడుతున్న గ్రామస్తులు



పడకల్‌లో జడకొప్పు ఆడుతున్న గ్రామస్తులు



నగరంలోని మార్కండేయ మందిరంలో గోపిశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



హిందూ వాహిణి సభ్యుల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ



మంచిప్పలో ఎడ్ల బండ్ల ప్రదర్శన

దారి పొడవునా గుంతలే..

- అధ్వానంగా అర్సపల్లి, గంజ్ బీటీ రోడ్డు
- తరచుగా ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్
- దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులు



మరమ్మతుల అనంతరం మళ్లీ తేలిన కంకర



గుంతలు తేలిన అర్సపల్లి, గంజ్ బీటీ రోడ్డు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): గంజ్ మార్కెట్‌కు, వ్యవసాయ మార్కెట్‌కు ప్రధానంగా మారిన అర్సపల్లి బీటీ రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. దారిపొడవునా గుంతలు తేలడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో తరచుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. గుంతలను తప్పించబోయి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కంకర తేలడంతో భారీ వాహనాల రాకపోకలకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల్లోకి దుమ్ము, ధూళి వస్తోంది. తద్వారా వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. గంజ్ మార్కెట్, వ్యవసాయ మార్కెట్‌కు ఇదే దారిగుండా వాహనాలు భారీ సంఖ్యలో వస్తాయి. అర్సపల్లికి వెళ్లడానికి కూడా రోడ్డు అనుకూలంగా, దగ్గరగా ఉండడంతో నిత్యం వందలాది సంఖ్యలో లారీలు, డీసీఎం వ్యాన్‌లు తిరుగుతుంటాయి. ప్రతి రోజు ఉదయం 3 గంటల నుంచి 9 గంటల వరకు వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడుతోందని వ్యాపారస్తులు వాపోతున్నారు. తీవ్రమైన దుమ్ముతో శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేసినా మళ్లీ తేలిన కంకర..

బీటీ రోడ్డుకు ఐదు నెలల క్రితం అధికారులు మరమ్మతులు చేశారు. కానీ, మరమ్మతులు కొన్ని రోజులు కూడా నిలువలేదు. కంకర లేచి మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. గతంలో కంటే ఎక్కువ ప్రమాదకరంగా మారాయి. నాణ్యతతో కొత్త రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని వ్యాపారస్తులు మున్సిపాలిటీ అధికారులను ఎన్నిసార్లు కోరినా పట్టించుకోడం లేదు. గంజ్, మార్కెట్ కమిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్తే తమకు సంబంధం లేదని చెబుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

నామమాత్రంగా పూడ్చారు



గతంలో ఏర్పడిన గుంతలను అధికారులు నామమాత్రంగా పూడ్చారు. పనులు నాణ్యతగా చేపట్టలేదు. దీంతో రోడ్డుపై మళ్లీ గుంతలు తేలాయి. వాహనాల రాకపోకలకు దుమ్ము లేస్తోంది. సమస్యను పరిష్కరించాలని ఎవరిని కోరినా తమకేం సంబంధం లేనట్లుగా ఉంటున్నారు.

– శ్రీనివాస్, వ్యాపారి

ప్రమాదాలు జరుగుతున్నాయి



వాహనాల రద్దీ పెరగడంతో గుంతలు తేలిన రోడ్డుపై ట్రాఫిక్ ఏర్పడుతోంది. భారీ గుంతలను తప్పించబోయి ఇప్పటికే నలుగురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వేయాలి.

– సంతోష్ కుమార్, వ్యాపారి

బహిరంగ సభను జయప్రదం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు

ఖలీల్‌వాడి: సీపీఎం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జనచైతన్య యాత్ర ఈ నెల 24న నిజామాబాద్‌లో ప్రారంభమవుతున్న సందర్భంగా నగరంలోని బహుజన కాలనీలో బుధవారం సామూహిక పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకికవాద పరిరక్షణకు, పేద ప్రజల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న సీపీఎం జనచైతన్య యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ హాజరవుతున్నారన్నారు. సీపీఎం నగర కమిటీ సభ్యులు మునీర్ హైమద్, బహుజన కాలనీ శాఖ సభ్యులు మారుతి, షేక్ ఇబ్రహీం, ఉష, రజియా బేగం, సాయిలు, పర్వీన్, మమత పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కన్క శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. న్యావనందితో పాటు నారాయణపల్లెలో రూ.35 లక్షలతో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ రమేశ్ రెడ్డి, వహీద్, గణేష్, గంగారం, నర్సయ్య, బాలగంగాధర్, రాఘవరెడ్డి, బాలరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ఎప్పుడు కూలుతుందో..?



మోపాల్ మండలంలోని కంజర్ శివారులో గల రైతువేదిక వద్ద విద్యుత్ స్తంభం కొన్నేళ్లుగా వంగిపోయి ఉంది. నిత్యం విద్యుత్‌శాఖ అధికారులు ఆ రోడ్డు మీదుగా తిరుగుతున్నా.. చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్తంభం ఎప్పుడు పడిపోతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే స్తంభాన్ని సరి చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: శ్రీనివాస్, విద్యుత్‌శాఖ ఏఈ

ఫోన్ నంబర్ : 7901678180

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దత్తపాదుక పూజలు చేస్తున్న కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రాహ్మణులకు అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం (ఇందూర్) గౌరవ అధ్యక్షుడు కంజర్కర్ భూపతిరావు అన్నారు. బుధవారం నగరంలోని గాజుల్‌పేట్ సంతాచారి మఠం దత్తాత్రేయ మందిరంలో సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పాదుక పూజలు చేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు భూపతిరావు, సంఘం అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్‌లు మాట్లాడుతూ.. సంఘం ఐక్యతకు, అభివృద్ధికి అందరూ సహకరించాలని, త్వరలోనే సంఘం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సభ్యుల ఆమోదంతో పనులు చేపడుతానమని తెలిపారు. అనంతరం సంఘం సభ్యులకు పంచాంగాలను వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్, చంద్రశేఖర శర్మ, ఉపాధ్యక్షుడు పురుషోత్తం పట్వారీ, ఉదయ్ బోదక్కర్, ప్రకాష్ కులకర్ణి, మల్లికార్జునరావు, విశ్వనాథ్ కులకర్ణి, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల జెండా పండుగ



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి మందిరం వద్ద జెండా పండుగను బుధవారం నిర్వహించారు. ఉగాది తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వారి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్, సభ్యులు రమేశ్, స్వామి, అనిల్, చిన్నరాములు, రమేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పుస్తకం అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రముఖ న్యాయవాది లోక భూపతిరెడ్డి, చిలుక కిష్టయ్యలకు సామాజిక సేవకుడు పట్వారి తులసి రూపొందించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంశాల పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా లోక భూపతి రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు, యువతకు అవసరమయ్యే చారిత్రక అంశాలు ఒక పుస్తక రూపంలో తులసి రూపొందించడం అభినందనీయమన్నారు. నేటి తరానికి ఆయన ఆదర్శమని అన్నారు.

బ్రాహ్మణ్‌పల్లి గ్రామ కమిటీ ఎన్నిక

జక్రాన్‌పల్లి: బ్రాహ్మణ్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొప్పు రాజేందర్, ఉపాధ్యక్షుడిగా బోయిడి అశోక్, నాగుల నాగేశ్, ప్రధాన కార్యదర్శిగా సింగారం నాగభూషణం, కోశాధికారిగా ఇమాన్యుయేల్, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాజేందర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,100	వెండి (కిలో)	70,500
22 క్యారెట్స్	54,485	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	25	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	40	60	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	12	20	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	230
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- బలగం – 1.20, 7.30
సార్ –10.30
స్క్రీన్-2- రంగమార్తాండ – 1.40, 7.40, 10.40
సార్ – 4.40
స్క్రీన్-3- దాస్ కా దమ్కీ – 10.30, 1.30, 7.30, 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- కబ్జా –12.40, 7.10
తూ జూటీ మై మక్కార్ (హిందీ) – 3.40, 10.10
స్క్రీన్-2 - దాస్ కా దమ్కీ – 1.30, 7.30
బలగం – 4.40, 10.40
స్క్రీన్-3- షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లిష్)– 10.45, 4.35, 10.30
కొస్టి(తెలుగు)– 7.30
స్క్రీన్-4- రంగమార్తాండ – 1.10, 7.25, 10.40
ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి – 4.25

దేవి	దాస్ కా దమ్కీ
నటరాజ్	కొస్టి (తెలుగు)
లలితామహల్	రంగమార్తాండ
విజయ్	బలగం